## కోడిపందేలు,పేకాట,మట్కా నిర్వహిస్తే

# కఠిన చర్యలు



### బాపట్ల డిఎస్పి రామాంజనేయులు

**బాపట్ల – నవభూమి :** సంక్రాతి పండుగ పురస్కరించుకొని కోడిపందేలు,పేకాట,మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు పేర్కొన్నారు.నిరంతరం డ్రోన్ కెమెరాలు పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేశామన్నారు.బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉత్తర్వులు మేరకు బాపట్ల సబ్ డివిజన్ డిఎస్పి రామాంజనేయులు సంక్రాంతి పండుగ సందర్భంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి కోడిపందేలు,పేకాట, మట్కా లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు, కొడి పందేలు,పేకాట,ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు డిఎస్పీ పలు సూచనలు చేశారు.సంఘ వ్యతిరేక కార్యకలాపాల్కెన కోడిపందేలు,జూదం,మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చె అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నా రన్నారు.బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి కోడి పందేలు,జాదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.గతంలో కోడిపందాలు ,పేకాట,మట్కా నిర్వహించిన వారిని ఇప్పటికి బ్కెండోవర్ కేసులు నమోదు చేశామన్నారు.సదరు ప్రదేశాలపై,నిర్వాహకులపై ప్రత్యేక్ష నిఘా ఉంచుతూ ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేసాం,సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడిపందాలు నిర్వహించినా,పందాలు నిర్వహణకు స్థలాలు,భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు తీర్ధయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ విహారయాత్రలకు స్టేషన్‌లో సమాచారం తెలపాలన్నారు.సంక్రాతి పండుగకు సెలవులుపై వెళ్ళు వారు ఇంటిలో బంగారం,వెండి ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో,లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరచుకోవాలన్నారు.దొంగతనాలను అరికట్టుటలో,అవాంఛనీయ సంఘటనలు నివారించడంలో,కోడిపందాలు,పేకాట,ఇతర జూద క్రీడలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.ఎక్కడ్కెనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబందిత ఎస్.హెచ్.ఓకి లేదా డయల్ 112కు కాల్ చేసి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.సమాచరం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుచున్నామన్నారు.సంక్రాంతి పండుగ నిమిత్తం ఊరికి వెళ్లివారు తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని డిఎస్పీ రామాంజనేయులు తెలిపారు.ద్విచక్ర వాహనము నడపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ,బాపట్ల టౌన్ సీఐ రాంబాబు,బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు,రూరల్ ఎస్సై శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న మనందరికీ స్ఫూర్తి








నవభూమి
జిల్లా అనుబంధం
12 జనవరి,2025 ఆదివారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in


## ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న

# జయంతి మహోత్సవం

◆ స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన వీరుడు వడ్డే ఓబన్న



**అనంతపురం, జనవరి 11 : నవభూమి** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్., జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కడప ఆర్టీసీ రీజినల్ చైర్ పర్సన్ పూల నాగరాజు, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఒక కులానికి, ప్రాంతానికి చెందినవాడు కాదని, ఆంధ్ర రాష్ట్రానికి నాయకుడు మాత్రమే కాదని, భారతదేశానికి స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఒక వీరుడు అని అన్నారు. భారతదేశం బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్రం పొందడంలో ఎవరెవరు వీరుడు పోరాడారు అంటే మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, తదితరుల గురించి మాట్లాడుకుంటామని, అయితే దేశంలో ప్రతి రాష్ట్రంలో, ప్రాంతంలో ఒక్కొక్క నాయకులు ఉండేవారని, వారు పెద్ద స్థాయిలో గుర్తింపు పొందలేదని, అయితే వారు చేసిన కృషి ఎంతో గొప్పది అన్నారు. 9,000 మంది ప్రజలలో స్ఫూర్తిని నింపి ఒక సైన్యంగా మార్చి బ్రిటిష్ పరిపాలనలో పేదల నుంచి ఎక్కువ పన్నులు వసూలు చేస్తామంటే ఎటువంటి సహకారం లేకుండా పోరాటం చేశారని చివరికి వడ్డే ఓబన్న కూడా ప్రాణాలను పోగొట్టుకున్నారన్నారు. అలాంటి మహనీయుని జయంతి మహోత్సవాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజునిర్వహించుకుంటున్నమని, ఇందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఆయన స్ఫూర్తిగా తీసుకొని ఒక బాధ్యత గల పౌరులుగా రాష్ట్రానికి, దేశానికి పేద ప్రజలకు ఏం చేయొచ్చు అనేది



ఆలోచించాలన్నారు. బీసీ వెల్ఫేర్ కింద ఆరు రకాల కార్పొరేషన్లు ఉన్నాయని, వాటన్నిటికీ ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక ఇచ్చిందని, దానిని జిల్లాలో కూడా అమలు చేస్తున్నామన్నారు. అందరూ బాగా చదువుకోవాలని, మంచి స్థాయిలో ఉద్యోగం సంపాదించాలని కోరుకున్నారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వతంత్రోద్యమంలో వడ్డే ఓబన్న కీలకంగా పని చేశారని, బ్రిటిష్ వారు ఒక గ్రామాన్ని ఆక్రమించుకున్న సమయంలో అందరు కులస్తులతో కలిసి వీరోచితంగా పోరాడారన్నారు. వడ్డే ఓబన్న జీవిత చరిత్ర గురించి భావితరాల పిల్లలు అందరికీ తెలియజేయాలన్నారు. అలాగే ఈరోజు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కూడా జరుపుకుంటున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిని, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పీడీ సలీం భాష, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, వడ్డెర కుల పెద్దలు, పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ అందిస్తున్న ప్రభుత్వం ఇది

**ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ ఆపద్బాంధవుడిలా మారింది**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**నియోజకవర్గంలో నలుగురికి 9.70లక్షల చెక్కుల పంపిణీ**



**అనంతపురం జనవరి 11 నవభూమి** రాజకీయాలకతీతంగా సీఎం సహాయనిధి కింద పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని నలుగురు బాధితులకు సీఎం సహాయ నిధి కింద 9.70లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన అమరనాథ్ కు 4లక్షల 50వేలు, చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన మురళి ముత్యాలకు 2లక్షల 56వేలు, అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడుకు చెందిన గాజుల షాకీర్ కు 39వేల 752రూపాయలు, ఆకుతోటపల్లికి చెందిన గుగ్గుళ్ళ అశ్వినికి ఎల్.ఓ.సి కింద 2లక్షల 25వేల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైద్యం పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం జనవరి 11 నవభూమి** చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లింగారెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి శనివారం మరణించగా విషయం తెలుసుకున్న, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్యాదిండి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.కనగానపల్లి మండలానికి చెందిన కురుబ ఆలమూరు నారాయణప్ప అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కనగానపల్లి కి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





# వడ్డే ఓబన్న మనందరికీ స్ఫూర్తి

- వడ్డే ఓబన్న వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**అనంతపురం జనవరి 11 నవభూమి** వడ్డే ఓబన్న మనందరికీ ఆదర్శనీయుడని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి కలెక్టరేట్లో వడ్డే ఓబన్న 218 వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డి ఆర్ ఓ పార్థసారథి , వడ్డెర సంఘం నాయకులు హాజరయ్యారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా నిర్వహిస్తోందని తెలిపారు. అందుకు కూటమి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న ఆంగ్లేయులపై పోరాటం చేసిన యోధుడని అభివర్ణించారు. స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడుగా పనిచేశారని తెలిపారు. ఆంగ్లేయులు రైతులపై విధించిన శిస్తు రద్దు కోసం, ఆడపిల్లల రక్షణ కోసం వడ్డే ఓబన్న ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.వడ్డెర సమస్యలపై అసెంబ్లీ లో మాట్లాడే అవకాశం వచ్చినందుకుఎంతో గర్వపడుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు.టీడీపీకి మద్దతుగా నిలిచిన వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు .వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వడ్డెర కార్పొరేషన్ కు అధిక నిధులు ఇచ్చి వారి జీవన విధానాన్ని పెంపొందించాలని కోరినట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చేర్చాలని తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపిణీ విషయాన్ని గుర్తు చేశారు. వడ్డెర కులస్తులు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారని వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉండి సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలిపారు.. సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించి అన్ని మండలాల్లో విగ్రహ ఏర్పాటు చేసే విధంగా స్థలాన్ని కేటాయించాలని పలువురు వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని కోరారు.కొత్త చెరువు లో పెద్ద ఎత్తున





వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.ఎమ్మెల్యే,మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికిన వడ్డెర సంఘం నాయకులు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం వడ్డెర సంఘం నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు వడ్డెరలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీల పక్షపాతి అని పేర్కొన్నారు. విశ్వకర్మ, వాల్మీకి మహర్షి,కనకాదాస జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా చేపట్టిందన్నారు .వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలు గుర్తించినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రీ సర్వేకు పైలట్ ప్రాజెక్ట్‌గా

# ఎంపికైన గుడికంబాలి గ్రామం

- గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టిన అధికారులు

**కౌతాళం, నవభూమి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్ - రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కౌతాళం మండలంలోని గుడికంబాలి గ్రామము రీ సర్వే జరుపుటకు పైలెట్ గ్రామముగా ఎంపిక అయ్యిందని తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి గుడికంబాలి గ్రామంలో అవగాహన ర్యాలీ మరియు రీ సర్వే గురించి అవగాహన తెలుపుతూ "గ్రామ సభ " నిర్వహించారు. ఈ గ్రామ సభలో తహశీల్దార్ మాట్లాడుతూ గుడికంబాలి గ్రామము రీ సర్వే లో బాగంగా పైలెట్ గ్రామముగా ఎంపిక కాబడినదని, జనవరి 20 తేదిన గుడికంబాలి గ్రామము నందు రీ సర్వే మొదలవుతుందన్నారు. గ్రామాన్ని 200 నుండి 250 ఎకరములకు ఒక క్లస్టర్ గా విభజిస్తారని, క్లస్టరుకు అనుగుణంగా ఒక సర్వేయర్, ఒక విఆర్వో , ఒక విఆర్ ఏ తో కలిపిన ఒక టీం లను ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రతి టీం ఒక రోజులు నోటీసులు ఇచ్చిన 20 ఎకరములు మాత్రమే సర్వే చేసి వారి డాక్యుమెంట్ ప్రకారం, వారి అనుభవము ప్రకారం మరియు రెవిన్యూ రికార్డుల ప్రకారం సరి చేసి సరియైన రికార్డును నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున దాదాపు 100 సంవత్సరముల తర్వాత జరిగే రీ సర్వేను గ్రామస్తులు తమ పొలాలు సర్వే చేయు సమయమున వారికి నోటీసులు ఇస్తామన్నారు. నోటీసులో నిర్ణయించిన తేది, సమయములో అందరు భూమి కలిగినటువంటి రైతులు తప్పక సదరు భూమికి సంబంధించి అన్ని పత్రములతో సహా హాజరై వారి హద్దులను చూపించవలేనని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, రజినీకాంత్ రెడ్డి, మండల సర్వేయర్ - యం.బసవరాజు, విఆర్వో అయ్యప్ప, గ్రామ సర్వేయర్లు చిన్న లక్ష్మి, శ్రీదేవి, విరుపాక్షి, జూనియర్ అస్సిస్టెంట్ గోపాల్, గ్రామ సర్పంచ్ సిద్దేశ్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, మహాలక్ష్మి రేనప్ప, మూలిగేరి బసవరాజు, గుడిసీలి గోపాల్, దేవరెడ్డి, బాలయ్య గారి ఈరన్న మరియు గ్రామ పెద్దలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేపల్లె సింధూరమ్మ ఆధ్వర్యంలో క్రికెట్ ట్రోఫీ



**అనంత పురం జనవరి 11 నవభూమి** సంక్రాంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పల్లె సింధూరమ్మ క్రికెట్ టోర్నమెంట్" శనివారం మండల కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమైంది. 8 రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ లో నియోజక వర్గానికి చెందిన దాదాపు 34 జట్లు పాల్గొంటాయి. మొదటి బహుమతి 20,116/- రూ. గా రెండవ బహుమతి 10,000/- రూ. ప్రైజ్ మనీ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు మొత్తం మూడు మ్యాచ్ లు నిర్వహించారు. ముందుగా కొత్తచెరువు, అగ్రహారం జట్లు తలపడగా మండల టీడీపీ కన్వీనర్ మైలే శంకర టాస్ వేయగా, పంచాయతీ సెకరెటరీ దాదిరెడ్డి విశ్వనాథ రెడ్డి బ్యాటింగ్ చేసి మాచ్ ను ప్రారంభించారు. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కొత్తచెరువు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 155 పరుగులు సాధించింది. అనంతరం బాటింగ్ కు దిగిన అగ్రహారం 70 పరుగులకు అలౌట్ అయ్యింది. అనంతరం పోటీపడిన బొగ్గలపల్లి (54) జట్టుమీద నల్లమాడ ఏ (55) విజయం సాధించింది. అంతరం చివర మ్యాచ్ ఒడిసి మండల కన్వీనర్ జయచంద్ర టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. నల్లమాడ జూనియర్స్ (126) పాత బాలాజీ స్కూల్ (65) విద్యార్థులు పోటీ పడగా నల్లమాడ జూనియర్స్ జట్టు గెలిచింది. ఈ సందర్భంగా పంచాయతీ సెకరెటరీ దాదిరెడ్డి విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు. యువతను ప్రోత్సహించడానికి తనవంతుగా విన్నర్స్ జట్టుకు 5000 రన్నర్స్ 2000 అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ ఇతర నాయకులు మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని, యువత అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నటు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 13,14,15 సంక్రాంతి సంబరాలు విజయవంతం చేయండి



**ఉప్పలగుప్తం నవభూమి** ఉప్పలగుప్తం సూర సేన యానం ఆంధ్ర గోవా బీచ్ సంక్రాంతి సంబరాలు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు సహకారం మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగుచున్నావని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి అని, వచ్చిన ప్రేక్షకులకు, రహదారి, అనేక మౌలిక సదుపాయాలు రకమైన, షాపులు, ఏవైనా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని కమిటీ వారు తెలియజేశారు శనివారం పత్రిక ప్రకటన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ దంగేటి చిట్టిబాబు, కోకన్వీనర్ లంకె భీమరాజు, కో కన్వీనర్ అయితా బత్తుల రాజశేఖర్, పలచోళ్ళ పద్మనాభం, ఇసుకపట్ల రఘుబాబు, మన్నే వెంకటేశ్వరరావు, సత్తి చిన్న, పోతురాజు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కారానికి చర్యలు



**మాడుగుల జనవరి 11 నవభూమి** : జనవరి 8 వ తేది వరకు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పిర్యాదులు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల తహసీల్దార్ కె.రమాదేవి శుక్రవారం తెలిపారు.ఈ సదస్సుల్లో 200 కంటే ఎక్కువ పిర్యాదులు పరిష్కారానికి అందాయని ఆమె అన్నారు.వాటిలో కొన్నిటిని పరిస్కరించామని, మరి కొన్నిటిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆమె తెలిపారు .అలాగే రిజర్వ్ సదస్సుల్లో 700 పైగా ప్రజలు వచ్చారని చెప్పారు.వాటిని కూడా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలను

# అధికారికంగా జరపడం శుభదాయకం

◆ వడ్డే ఓబన్న సేవలు మరువలేనివి ◆ వడ్డె ఓబన్న సమితి నాయకులు



**కౌతాళం, నవభూమి:** రాష్ట్రంలో తొలి స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వడ్డే ఓబన్న జయంతి వేడుకలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వడ్డెర కులస్తులు శ్రీ వడ్డే ఓబన్న చిత్ర పట్టాన్ని తహసీల్దార్ కి అందజేశారు. చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న సమితి నాయకులు వడ్డే ఓబన్న రేనాటి ప్రాంతంలో 1807 జనవరి 11న జన్మించారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి ఆయనను స్వాతంత్ర సమరయోధునిగా గుర్తించిందని, ఈ నేపథ్యంలో వడ్డే ఓబన్న చరిత్ర ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేపుతోందన్నారు. నరసింహారెడ్డి, ఓబన్నల మిత్రత్వం చిన్ననాడే మొదలై, మరణం వరకు కొనసాగిందన్నారు. అప్పట్లో గ్రామ రక్షకుల జీతాలను తెల్లదొరలు రద్దుచేశారన్నారు. ఉయ్యాలవాడ వంశానికి ఎప్పటినుంచో అందుతున్న భరణాలను ఎగ్గొట్టారని, రైతులపై అధిక పన్నులు విధించారన్నారు. కరువు, కాటకాలతో పంటలు పండకపోయినా.. బలవంతంగా రైతులనుంచి శిస్తు వసూలు చేసేవారని, 1846 అక్టోబరు 6న జగన్నాథకొండ వద్ద భీకర పోరాటం సాగిందన్నారు. నరసింహారెడ్డి అనుచరుల్లో చాలామంది మరణించారని, అయినా, ఓబన్న, సైరా.. చివరివరకు పోరాడారని చెప్పారు. ముందుగా వడ్డే ఓబన్న వీరమరణం పొందారని, అప్పటికి ఆయన వయసు 39 సంవత్సరాలని, వడ్డెర జాతికే కాదు ప్రపంచానికే రేనాటి వీరుడు వడ్డే ఓబన్న అని, చరిత్రను తెలియ జేసే విధంగా ఆయన జయంతిని అధికారింగా ప్రకటిస్తూ సియం చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వందల సంవత్సరాలు మరుగునపడిన ఆయన ఖ్యాతిని వెలుగులోకి తెచ్చిన సీఎం చంద్రబాబునాయుడికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే తాయన్న , వి.ఉలిగప్ప, వి.నవీన్ కుమార్, వి.పరమేష్ , వి.సురేష్ , వి. ఉలిగప్పా తదితరులు పాల్గొన్నారు.

# గోకులాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం

మంత్రి గొట్టిపాటి రవికుమార్



**బాపట్ల – నవభూమి :** గోకులాల నిర్మాణాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని,తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని,రైతులకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని గోవాడ గ్రామంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి నిర్మాణం పూర్తి చేసుకున్న పలు గోకులాలను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత పాడి పరిశ్రమపై ప్రత్యేక ద్రుష్టి కేంద్రీకరించారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే 12,500 గోకులాలను నిర్మించినట్లు మంత్రి వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో కేవలం 260 గోకులాలను మాత్రమే నిర్మించిందని మంత్రి తెలిపారు.ఇటువంటి చర్యలతో పాడి పరిశ్రమ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిరదన్నారు.నిధులు దుర్వినియోగం తప్ప పాడి పరిశ్రమ అభి్రవృద్ధికి గత వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.స్థానిక సమస్యల పరిష్కారం బాపట్ల జిల్లాలో శనివారం గోకులాలు ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్లు,డ్రైన్లు వంటి పలు అభివృద్ధి పనులు మంత్రి ప్రారంభించారు.మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను స్థానికులు కలిసి పలు అభ్యర్థనలు చేశారు.దీనిపై వెంటనే స్పందించిన మంత్రి ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.ఒక్కో గోకులాన్ని సుమారు రూ.2.30 లక్షలతో నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.దీనితో గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి,తద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇటువంటి అనేక పథకాల ద్వారా గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తుందని ఆయన వెల్లడిరచారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీప్రఖర్ జైన్,పలువురు నేతలతో పాటు అధికారులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల – నవభూమి :** మండలంలోని మరిప్రోలు వారిపాలెం పంచాయితీ మద్దిబోయినవారిపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు సీసీ రోడ్డును రిబ్బన్ కట్ చేసి శీలఫలకాన్ని ప్రారంభోత్సవం చేశారు.ఏపీలో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధిలో ప్రథమ స్థానంలోఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కమల సాంబశివరావు,జనసేన పార్టి మండల అధ్యక్షులు దాసరి యేసుబాబు,బాపట్ల మండల ప్రధాన కార్యదర్శి గుడిపల్లి సాంబశివరావు,ఎంపిడిఓ బాబురావు,పంచాయితీ సెక్రటరీ సుధాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు,సచివాలయం సిబ్బంది,తెలుగుదేశం,జనసేన,బీజేపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీలను ఎన్టీఆర్ కాలనీలుగా ఎలా మారుస్తారు?

### దెందులూరు మాజీ ఏఎంసీ ఛైర్మన్ అప్పన ప్రసాద్



**దెందులూరు . జనవరి 11 నవభూమి** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన జగనన్న కాలనీలను ఎన్టీఆర్ కాలనీలుగా ఎలా మారుస్తారని గత ప్రభుత్వ కీర్తి ప్రతిష్టలను కూటమి ప్రభుత్వం ఆపాదించుకోవడం సరేంది కాదని వైఎస్ఆర్సిపి సీనియర్ నేత దెందులూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ అప్పన ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఒకే ఇంట్లో ఉంటున్న రెండు మూడు కుటుంబాలు అసలు ఇల్లు లేని స్థలం లేని పేదల కష్టాలు చూసి విని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి నివాసించడానికి పక్కా ఇళ్లను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా విమర్శకుల సైతం ప్రశంసించారని అన్నారు. ఇందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ఒక్కసారిగా జగనన్న కాలనీలను ఎన్టీఆర్ కాలనీలుగా మారుస్తూ జీవో ఇవ్వడం బాధాకరమన్నారు. ప్రజలకు స్థల సేకరణ రుణాల మంజూరు ఇల్ల నిర్మాణం వేటిలోనూ సంబంధం లేని కూటమి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీర్తిని ప్రతిష్టను ఆపాదించుకుంటే రాదని రాష్ట్ర ప్రజలతోపాటు ఎల్లనిర్మాణ లబ్ధిదారులు అందరూ గమనిస్తున్నారని అన్నారు. కూటమిప్రభుత్వం వెంటనే విడుదల చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని మాజీ ఏఎంసి ఛైర్మన్ అప్పన ప్రసాద్ డిమాండ్ చేశారు

## మోదమ్మకు పావు కేజీ వెండిని విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల జనవరి 11 నవభూమి:** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు పావు కేజీ వెండి నీ విరాళంగా అందజేశారు.గ్రామానికి చెందిన అద్దేపల్లి చిరంజీవి మహాలక్ష్మి దంపతులు అమ్మవారికి పావు కేజీ వెండి నీ విరాళంగా ఆలయ కమిటీ ఛైర్మన్, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు.వీరిని ఆలయ కమిటీ ఛైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు , మజ్జి మహేష్ , కొన అప్పల నాయుడు , రాయపురెడ్డి కొండలరావు, ముమ్మిన రమణ బాబు (ఎంపీటీసీ) , అప్పాన నాయుడు , జాజిమొగ్గల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సులేకెరీ బసమ్మను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**కౌతాళం, నవభూమి:** మండలంలోని సులేకెరీ గ్రామానికి చెందిన కురువ బసమ్మను శుక్రవారం ఉదయం ఏపీ సరిహద్దు కర్ణాటక ప్రాంతంలో మురవణి పొలాల్లో గొంతు కోసి హత్య చేశారని, ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన నిందితులను గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న,ప్రధాన కార్యదర్శి ఎం. కె.రంగస్వామి డిమాండ్ చేశారు. బసమ్మ డబ్బు, నగల కోసం హత్య చేశారా! లేక ఎందుకోసమైతే చేశారా? అనే దానిపై సమగ్రంగా విచారణ చేసి నిందితులను గుర్తించి వారిపై కఠినంగా శిక్షించే విధంగా కేసు నమోదు చేయాలని కర్ణాటక పోలీసులను వారు కోరారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కురువ సంఘం సహాయ కార్యదర్శి కొత్తపల్లి దేవేంద్ర, కౌతాళం కురువ సంఘం నాయకులు కుంటనహల్ శివరాం, సులేకేరి చిన్న ఈరన్న, నాగిరెడ్డి , దేవిరెడ్డి , శంకరన్న, అదిరెడ్డి, రాజ కృష్ణ ,హనుమంతరెడ్డి ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు ఎమ్మిగనూరు పుట్టినిల్లు

◆ఫ్రెండ్లీ జర్నలిస్టుల టెన్నిస్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

◆క్రీడల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

◆క్రీడాకారులకు ఎమ్మిగనూరు పుట్టిలాంటిది

◆ఎస్ఐలు డాక్టర్ నాయక్,శ్రీనివాసులు







**ఎమ్మిగనూరు, జనవరి 11 నవభూమి:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని ఎమ్మిగనూరు టౌన్ ఎస్ఐ డాక్టర్ నాయక్, రూరల్ ఎస్సై శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు ఎమ్మిగనూరు పుట్టినిల్లు అని ఎమ్మిగనూరు పట్టణ ఎస్ఐ డాక్టర్ నాయక్,ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ కే శ్రీనివాసులు,ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపియుడబ్లుజే)తాలూకా అధ్యక్షులు బీ శ్రీనివాస నాయుడు, ఏపిజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేఎండి ఫారుక్, సీనియర్ పాత్రికేయులు వడ్డే బజారప్ప,హేమంత్ కుమార్,ఖురేషి అష్రాఫ్, అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మిగనూరు జర్నలిస్టులు ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ను ఎస్ఐ లు డాక్టర్ నాయక్, కే శ్రీనివాసులు,జర్నలిస్టు యూనియన్ నాయకులు శ్రీనివాస నాయుడు,ఫారుక్,షబ్బీర్,రజాక్ ప్రారంభించారు. ఎపిడబ్లుజేఎఫ్ తాలూకా అధ్యక్షులు షబ్బీర్ ఆద్వర్యంలో సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ రజాక్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. సమాజ హితం కోసం జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తారు. కుటుంబానికి అవసరమైన ఇంటి పనులు చేయరేమో కానీ సమాజ శ్రేయస్సు కోసం అరాటపడుతారు. ఇటువంటి పాత్రికేయులు సమయం కేటాయించుకొని క్రీడలు జరుపుకోవడం హర్షణీయం. జిల్లా, రాష్ట్ర ,జాతీయ క్రీడలకు ఎమ్మిగనూరు వేదిక గా ఉంటుంది. క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వం కలిగి ఉండి ఆరోగ్యంగా ఉండవచ్చు. 3 రోజులు పాటు జరిగే జర్నలిస్టుల టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ను క్రీడా స్ఫూర్తితో ఆడుతూ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు.అలాగే క్రీడలకు సహకరించిన టిడిపి నాయకులు బందనవాజ్ , రియల్ ఎస్టేట్ వ్యాపారి అన్వర్ లను అభినందించారు. కార్యక్రమంలో పాత్రికేయులు చిన్నఆకుల నాగరాజు, పరమేష్, కాశీమ్,దేవేంద్ర మూర్తి, నూర్ అహ్మద్,బాబు రాజు, మక్బూల్, వీ రామకృష్ణ , ఎం ఈరన్న,బీ నాగరాజు, అశోక్, రాజా శరత్,శివ,యు రామకృష్ణ, రాజేష్, బెస్త రవి కుమార్, రహిమాన్, జిలాన్, గొల్ల రవి కుమార్,శంకర్,అనిల్,రాజు, అల్మద్దయ్య గౌడ్, ఎల్లయ్య ఆచారి, ఖలీల్,బాలాజీ, సోహేల్, పార్థ సారథి,ఆర్ టీవీ వెంకట్ ,హరి, రుక్మాన్, ఎం రాజు, సి ఈరన్న, లక్ష్మన్న, డాన్స్ రవి కుమార్, బనవాసి ఈరన్న,ఖాదర్ బెగ్, రహిమాన్, సునీల్, ముగతి ఈరన్న, రంగన్న ,విజయ్ తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు షాహిద్ అఫ్రిది,రఘు పాల్గొన్నారు.

### పశువులు పెంపకం పాలు ఆరోగ్యానికి

# పోషక ఆహారం:ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం నవభూమి** గొల్లవిల్లిలో నిర్మించిన పశువుల షెడ్ ను అమలాపురం ఎం ఎల్ ఏ అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. పాడి దిగుబడి తగ్గి పోతున్నందున పశు సంరక్షణ ప్రతీ గ్రామంలో చేపట్టేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రణాళికలు రూపొందించి కేంద్రం నుండినిధులు రాబట్టి పశు వులపెంపకానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు . పేదవారికి రెండు లేక మూడు సెంట్లు స్థలం గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తుండగా పశువులు పెంపకానికి స్థలం వుండ దుకావున రెండు యకారాలు ఒక చోట పశువులను కట్టేందుకు స్థలం ఇవ్వనున్నట్టు ఎం ఎల్ ఏ వివరించారు. అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డి రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో 879 పశు షెడ్ లు మంజూరుకాగా వీటికి 18 కోట్ల 28లక్షల 63 వేలు రూపాయలు మంజూరయ్యా యన్నారు. వీటిలో 311 షెడ్ లు పూర్తి కాగా 135 రూఫ్ లెవెల్ లో వున్నాయన్నారు. 351 బేస్మెంట్ లెవెల్ లో బున్నాయన్నారు. ఈకార్య క్రమంలో మెట్ల రమణ బాబు ఆముడ ఛైర్మెన్ అల్లాడ సోంబాబు , ఏపీ డి రాంబాబు, సీసీ వీరబాబు, ఏపీవో రాజామణి రాష్ట్రఆర్య వైశాల్య డైరెక్టర్ కంకటాల రాంబాబు, సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ ,నీటి సంఘం అధ్యక్షులు నల్లా సత్యనారాయణ, మోటూరి రవిశంకర్, అంబేడ్కర్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మి నారాయణ మండల పార్టీ అధ్యక్షులు ఆరిగెల నానాజీ, పెయ్యల దుర్గారావు,మంచెం బాల కృష్ణ , సర్పంచ్ చిక్కం పెదబాబు వానపల్లి పాలెం సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు ,ఉంద్రు రాజబాబు, చిక్కం ఉమేష్, జనసేన నాయకులు చిక్కం భీముడు, టిడిపి జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల యేసు, చిక్కం వెంకటకృష్ణ, విద్యా కమిటీ ఛైర్మన్ వాల సత్యనారాయణ, మద్దింశెట్టి సీతారాములు, పిఈటి గొలకోటి ఫణింద్ర, అర్ధాని శ్రీనివాసరావు, ధోనిపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.









# జ్యోతి దర్శనానికి బయలుదేరి వెళ్లిన అయ్యప్ప స్వాములు









**దెందులూరు జనవరి 11 నవభూమి** అయ్యప్ప మాలలు ధరించి కఠోర దీక్ష కఠిన దీక్ష చేసి దీక్ష విరమణ చేసి లింగపాలెం మండలం అయ్యప్ప రాజు గూడెం నుండి శబరిమలై పాదయాత్రకు జ్యోతి దర్శనానికి అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. శ్రీనివాస హార్వెస్టర్ సరఫరా అధినేత పేరం శ్రీనివాస్ స్వామితో పాటు పలువురు స్వాములు విడిముడి ఎత్తుకొని దీక్ష వి రామం చేసి శబరిమల బయలుదేరి వెళ్లారు.

# అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

### కొండేటి చిట్టిబాబు



**మామిడికుదురు. నవభూమి .**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిచో ఇండియా కూటమి మిత్రపక్షాలతో కలిసి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి ప్రభుత్వం నాయకుల ఇంటిముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు శ్రీ కొండేటి చిట్టిబాబు . శనివారం మామిడి కుదురు మండలం నగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పీతల రామచంద్రరావు, సిపిఐ నాయకులు ఎన్ బుచ్చిబాబు, అమ్ ఆద్మీ పార్టీ నాయకులు నల్లి శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు మణి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, యార్లగడ్డ రవీంద్ర, వంటెద్దు బాబి, అప్పన శ్రీరామకృష్ణ, పాలెపు ధర్మారావు, సరెల్ల ప్రసన్నకుమార్, అయితాబత్తుల సుభాషిని, మాచవరపు శివన్నారాయణ, వడ్డీ నాగేశ్వరరావు, ధోనిపాటి విజయలక్ష్మి ,కుడుపూడి శ్రీను, బొంతు రాజేంద్రప్రసాద్, దేవరపల్లి రాజేంద్ర బాబు ,కొండేటి వెంకటేశ్వరరావు, మొల్లేటి వెంకటేశ్వరరావు, సుగ్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మండల వైసీపీ కన్వీనర్‌గా రెండవసారి దేశాయి ప్రహ్లాద్ ఆచారి

### హర్షం వ్యక్తం చేసిన నాయకులు, కార్యకర్తలు



**కౌతాళం, నవభూమి :** కౌతాళం మండల వైసీపీ కన్వీనర్ గా రెండవసారి దేశాయి ప్రహ్లాద్ ఆచారిని వైసీపీ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. దీంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం దేసాయి సైన్యం, వైసిపి నాయకులు నరసింహులు, పిన్నయ్య రమేష్, రామాంజనేయులు, ఈరన్న, నరసారెడ్డి, తిరుమల, వీరారెడ్డిలు మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి ని కలిసి శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రాలయం రైతు బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రాలయం ఎమ్మెల్యే వై .బాల నాగిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ .వి .మోహన్ రెడ్డిలకు ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధికే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యత

### మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి



**కౌతాళం, నవభూమి:** గ్రామాల అభివృద్ధికే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యత అని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. కౌతాళం మండలంలోని రాజ్ నగర్ క్యాంప్ లో కొత్తగా నిర్మించిన గోకుల షెడ్లను మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, కౌతాళం మండల నాయకులు ఉలిగయ్య , ఎల్ ఎల్ సీ చైర్మన్ టిప్పు సుల్తాన్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గ పరిధిలో రైతుల అభివృద్దే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ఫండ్స్ నుండి గోకుల షెడ్డు అనే గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టడం జరిగిందన్నారు. రైతులకు మరియు పాడి పరిశ్రమల పంటలకు స్వేచ్ఛని మరియు ఉపాధిని కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల అధికారులు ఎంపీడీఓ సుబ్బరాజు ,%ఘ్రూా% శంకర్ మహదేవ్ , వెటర్నిటీ డాక్టర్ జగదీష్ , కౌతాళం మండల నాయకులు సతీష్ నాయుడు ,అడివప్ప గౌడ్ ,జనసేన రామాంజనేయులు, మాజీ సర్పంచ్ చంద్ర , అద్దాల శ్రీరామ్ , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరిగేరి హైస్కూల్లో పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

### చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం




**కౌతాళం, నవభూమి :** మండల పరిధిలోని ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో -2005 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు రామలింగప్ప, రామాంజనేయులు, నల్లప్ప, నబిరసూల్, నాగర్జున మరియు హై స్కూల్ చైర్మన్ శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలలో జరిగిన కష్టాలు,సుఖాలు, బాధలు, ఆనందాలు ఒకరు సమస్యలు ఒకరు పంచుకున్నారు. అదే విదంగా పదో తరగతి పూర్తి అయిన తర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ల కొంతమంది ఉంటే... మరి కొంత మంది విద్య, ఉపాధి, వివాహం మరియు ఇతర కారణాలతో ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. 20 ఏళ్ల క్రితం మన పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలు మిగిలిన మధురానుభూతులు.. ఆత్మీయ పలకరింపులు ఉపాధ్యాయులు వాత్సల్యం మరూపురానివి అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ 20 ఏళ్ళు జీవన పోరాటంలో.. విద్యా,ఉద్యోగం, పెళ్లి,పిల్లలు బాధ్యతల్లో మునిగి తేలిన మనం. మన ఉరుకులు పరుగులు జీవితాల్లో ఈ ఒక్క రోజు అని మరల మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నామని చెప్పారు. ఈ రోజున మన జీవితాలతో మరో మదుర జ్ఞాపకంగా మలుచుకోవాలని గురువులు తగు సూచనలు ఇచ్చారు.

# మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందజేసిన పొత్తూరు దినేష్ చౌదరి

**అనంతపురం జనవరి 11 నవభూమి** 45వ డివిజన్ లో పనిచేసే మున్సిపల్ కార్మికులకు టిడిపి నాయకుడు పొత్తూరు దినేష్ చౌదరి పనిముట్లు అందజేశారు. తన సొంత ఖర్చులతో పనిముట్లు కొనుగోలు చేసి వాటిని అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకులు గంగారాం చేతుల మీదుగా ఈ పనిముట్లను మున్సిపల్ కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా దినేష్ చౌదరి మాట్లాడుతూ పనిముట్లు సరిగా లేక మున్సిపల్ కార్మికులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా తన సొంత ఖర్చులతో వీటిని అందించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభిప్రాయపడ్డారు. దినేష్ చౌదరిని దగ్గుపాటి ప్రతాప్ తో పాటు బుగ్గయ్య చౌదరి, గంగారాం ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ కార్మికులకు మనం ఎంత సహాయం చేసినా తక్కువే అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు రమణ, నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాస్ చౌదరి, కడ్డీల శీన, మహిళా నాయకురాలు చరిత తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ హైవేలను నేషనల్ హైవేలుగా మార్చాలని కేంద్రమంత్రికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ

## స్పందించి సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి గడ్కరి

## ప్రత్యేక అధికారిని పంపి పరిశీలిస్తామని లేఖ

## ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, జనవరి 11 నవభూమి** బాపట్ల జిల్లా పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలోని పలు కీలక స్టేట్ హైవే లను నేషనల్ హైవేలుగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి రాసిన లేఖకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి స్పందించారు. ఎమ్మెల్యే ఏలూరి రాసిన లేఖకు ఆయన సమాధానం పంపారు. తక్షణమే స్టేట్ హైవే లను నేషనల్ హైవేలుగా మార్చేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తామని ఇందుకోసం ఒక ప్రత్యేక అధికారిని పంపిస్తామని లేఖలో పేర్కొన్నారు. లేఖలో ప్రస్తావించిన ప్రధానరహదారులను నిబంధనల ప్రకారం అప్గ్రేడ్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు కోరుతామన్నారు.అభ్యున్నతికి పాటుపడుతూ సకాలంలో స్పందిస్తూ చర్యలు చేపడుతున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే ఏలూరి ప్రతిపాదించిన హైవేల వివరాలు ఇలా గుంటూరు టు నాగులప్పలపాడు వయా ప్రత్తిపాడు, పెద్ద నందిపాడు, పర్చూరు ,ఇంకొల్లు మీదుగా నాగులుప్పలపాడు వరకు 83.120 కిలోమీటర్లు స్టేట్ హైవే ని నేషనల్ హైవే గా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.అద్దంకి టు మోటుపల్లి వయా రేణగివరం, అలవాలపాడు, చందలూరు, కొణికి, ఇంకొల్లు మీదుగా మోటుపల్లి వరకు 40.90 కిలోమీటర్లు స్టేట్ హైవే ని నేషనల్ హైవే గా మార్చాలని వివరించారు.
బాపట్ల టు మార్టూరు వయా నర్సాయపాలెం, కంకటపాలెం, చెరుకూరు, వీరన్నపాలెం, కొమరినేని వారి పాలెం, ఉప్పుటూరు, పర్చూరు ,యద్దనపూడి, మీదిగా దేగరమూడి ఎన్ హెచ్ 16 వరకు 53 కిలోమీటర్లు రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కేంద్ర మంత్రి గడ్కరిని కోరారు.

# జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్



**బాపట్ల – నవభూమి :** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వడ్డే ఓబన్నను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. శనివారం వడ్డే ఓబన్న 218 జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు.వడ్డే ఓబన్న నంద్యాల జిల్లాలో సంజామాల మండలం నోస్సం గ్రామంలో 1807 జనవరి 11న జన్మించారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యంపై రైతులు పండిరచిన పంటలకు శిస్తు వసూలుకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి ఓబన్న పోరాటాలు చేసి ప్రజల కోసం నిలిచారన్నారు.ఈకార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో అంపశయ్యపై ప్రజారోగ్యం

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అద్దంకి, నవభూమి** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అద్దంకి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 22 మందికి సంబంధించి రూ. 43 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలకు అండగా నిలబడుతోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం అంపశయ్య మీద ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు.రివడ్డే ఓబన్నను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

# మహిళ ప్రాణాలను కాపాడిన సూర్యలంక అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసులు



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణంలోని నివాసముండే 26 సంవత్సరాల వయస్సు గల మహిళ వ్యక్తిగత కారణాలతో చనిపోవాలనే ఉద్దేశంతో శనివారం సూర్యలంక సముద్రపు తీరం నందు ఆత్మహత్యకు యత్నించినది.గస్తీ విధులలో ఉన్న సూర్యలంక అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి,అప్రమత్తంగా వ్యవహరించి ఆమె ప్రాణాలను కాపాడారు.అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులను పిలిపించి వారికి అప్పగించారు.అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసులు త్వరితగతిన స్పందించి అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఆత్మహత్యకు యత్నించిన మహిళను ప్రాణాలతో చూడగలుతున్నమని,పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు ప్రశంసనీయమని,యాత్రికుల రక్షణకు జిల్లా ఎస్పీ తీసుకున్న రక్షణ పరమైన చర్యలు అమోగమని యాత్రికులు కొనియాడారు.అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసులకు,జిల్లా ఎస్పీకి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

## రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లోనూ అధికారికంగా జన్మదిన వేడుకలు సంతోషకరం





**హొళగుంద. నవభూమి:** స్వాతంత్ర్య ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని వడ్డెర నాయకులు పేర్కొన్నా రు. స్థానిక మండలంలోని శనివారం ఆయన జయంతి వేడుకలను వడ్డెర సేవా సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ,హొళగుంద మండల అధ్యక్షుడు ఎర్రి స్వామి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వడ్డెర సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845లో వడ్డే ఓబన్న నేతఅత్వంలో ఉద్యమం కొనసాగిందని, ఈ ఉద్యమంలో వడ్డే ఓబన్న కీలక పాత్ర పోషించారన్నారు. తొలి నుండి వడ్డే ఓబన్న పేద రైతుల, గ్రామస్తుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్రను పోషించి స్వరాజ్యం కోసం చేసిన కఅషి చేసిన వ్యక్తిగా, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన ఉద్యమ పోరాటం అందరూ గర్వించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిగేరి అంజి, శ్రీనివాసులు, రాజు, వెంకటేష్, కృష్ణ, శివరాజు, రాంబాబు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు





# మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలి

**అనంతపురం జనవరి 11 నవభూమి** కళ్యాణదుర్గం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవ తీసుకునిలి వారికి కానుకలు అందజేయడం చాలా గొప్ప విషయం.. గత టీడీపీ ప్రభుత్వంలో అందరికి సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు అందజేసేవారు.. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని విస్మరించింది.. కానీ మన కళ్యాణదుర్గం శాసనసభ్యులు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి కానుకలు అందజేయాలనుకోవడం అనుకున్నదే తడువుగా నేడు వారికి ప్రజావేదికలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ చేతులు మీదుగా వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మున్సిపల్ మాజీ, తాజా కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, సీనియర్ నాయకులతో కలసి సంక్రాంతి కానుకలుఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు.. ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు..



# దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



**ఎమ్మిగనూరు, నవభూమి:** దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలం హాలహర్వి గ్రామంలో మంగళవారం మాల కాసింపై హత్యాయత్నం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, మాల మహానాడు ఆధ్వర్యంలో నందవరం మండల కేంద్రంలో రాస్తారోక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు నాయకులు మహానంది సాయిరాం మాట్లాడుతూ కాసింపై దాడి చేసి నాలుగు రోజులైనా ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం విచారకరమని వారన్నారు, స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా నేటికీ దళితులపై దాడులు హత్యాచారాలు మానభంగాలు అశ్వీత కొనసాగుతుందని వాటిని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం ముసలమైందని వారన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎల్లప్ప, చంద్రశేఖర్,భరత్, కాసిం లింగన్న, గోరంట్ల, మధు, హుసేని, తదితరులు పాల్గొన్నారు

# సూపర్ స్టార్ కృష్ణ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**పల్నాడు నవభూమి:** జిల్లా నరసరావుపేట స్థానిక శ్రీనివాస నగర్ లోని కట్టా రాములు వృద్ధ ఆశ్రమంలో శుక్రవారం టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు యండి.ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో దివంగత సినీ హీరో నటులు సూపర్ స్టార్ కృష్ణ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్న పాటి ఈశ్వర్ రెడ్డి, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు దుర్గా స్టుడియో బాబు,డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇంచార్జ్ మాజీ సభ్యులు ఎస్.కె. జిలాని మాలిక్, నబీ బాజీ, కృష్ణ అభిమానులు పి.వెంకటరావు, పద్మాలయ వేణు, బి.కొండలరావు, ఆంజనేయులు, లింగంగు%శీ%ట్ల రాములు, మార్తిచంద్ర,చిన్నికృష్ణ,కె.సామ్రాట్,శ్రీనివాసరెడ్డి,షేక్.సలాం, షంషీర్ఆలి, కె.పౌలు,సాగర్,యం.రాజా, బెల్లంకొండ శ్రీను,నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిత్ర పరిశ్రమకు సినీ హీరో కృష్ణ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నరసరావుపేట పట్టణంలో సినీ నటులు సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆయన జన్మదినం మే 31 లోపు ఏర్పాటు చేయాలని, దానికి వక్తలు సహకరించాలని ఫరూక్ బాబు కోరగా విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి అన్నీ అనుమతులతో ఎవరికి ఆటంకం లేకుండా విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు.

# భీమవరంలో రూ.24 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్

**ఆకివీడు, నవభూమి:** భీమవరం ప్రభుత్వాసుపత్రికి రూ.24కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ను మంజూరు చేస్తున్నట్టు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. స్థానిక సీహెచ్సీ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.1.99కోట్ల వ్యయంతో నిర్మించిన 30 పడకల ఓపీ విభాగాన్ని, రూ.65లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నాలుగు పడకల డయాలసిస్ కేంద్రాన్ని డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలు పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సహాయాలపై వైద్యులను ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా నిరంతరాయంగా పనిచేయడానికి అవసరమైన వైద్య, టెక్నికల్ తదితర సిబ్బందిని కూడా ఏర్పాటుచేసిన దాత దాట్ల సత్యనారాయణరాజు అభినందనీయులన్నారు. ఉద్దానంలో సుమారు 34వేల కిడ్నీ కేసులున్నాయని, సీకేడిగా మారకుండా నిరంతర సేవలను అందించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

# వైసీపీ పట్టణ అధ్యక్షుడుగా కామర్తి నాగేశప్ప



**ఎమ్మిగనూరు, నవభూమి** :ఎమ్మిగనూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా ఒకటో వార్డ్ కౌన్సిలర్ కామర్తి నాగేశప్పను వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పట్టణం లోఉన్న శిల్ప ఎస్టేట్ నందు ఉన్న వైసిపి కార్యాలయంలో కామర్తి నాగేశప్ప విలేకరుల సమావేశంలో నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ బుట్టా రేణుక కు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కె. జగన్ మోహన్ రెడ్డి, వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు వై. రుద్ర గౌడ్ , మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రఘు,వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్,జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్, కౌన్సిలర్ల లకు, వార్డు ఇంచార్జులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కామర్తి నాగేశప్ప మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ,ప్రజల సమస్యలను ప్రభుత్వ ముందుంచి సమర్థంగా పోరాడటానికి మా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అలాగే నాకు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో కచ్చితంగా నిర్వహిస్తాని తెలిపారు. పట్టణ అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారానికి నా శక్తి మేర కృషి చేస్తానని.ప్రజల నమ్మకాన్ని,పార్టీ గౌరవాన్ని నిలబెట్టడమే నా లక్ష్యం అని,నియామకంతో స్థానిక నాయకత్వం మరింత బలోపేతం అవ్వడంతో పాటు,ప్రజల సమస్యలను అధికార పార్టీకి ధైర్యంగా వినిపించడంలో ముందుంటుందని.స్థానిక సమస్యలపై గళమెత్తి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం. ప్రజా సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ చర్యలను పర్యవేక్షించడం. పార్టీ మార్గదర్శకాల ప్రకారం ప్రజలతో మమేకమై,ప్రజల సమస్యలపై పోరాటంలో ప్రతి కార్యకర్త కలుపుకొని పోతామని, పార్టీ గౌరవాన్ని కాపాడడమే ముఖ్య ఉద్దేశమని నాగేశప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మీసాల నీలకంఠ,పాల శ్రీనివాస్ రెడ్డి,గడిగే చంద్ర శేఖర్,సోమేశ్,పామయ్య,నరసింహులు,లతారెడ్డి, కడిమెట్ల నాగార్జున రెడ్డి,గోకరమ్మ,మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలకు ..

# మంత్రి గొట్టిపాటి పరామర్శ





**అద్దంకి, జనవరి 11 నవభూమి** అద్దంకి మండలంలోని చక్రాయపాలెం గ్రామానికి చెందిన తిరుపతి నాగరాజు రోడ్డుప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నాగరాజు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. చక్రాయపాలెం గ్రామంలోనే ఏలూరి సింగరావు, మల్లిపెద్ది రాంబాబు ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అద్దంకి మండలంలోని శ్రీనివాస్ నగర్ లో నూతి నవీన్ కుమార్ ఇటీవలే గుండె సమస్యతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులమ పరామర్శించారు.శ్రీనివాస్ నగర్ లోనే నూతి హరికృష్ణ అనారోగ్యంతో బాధపడుతుంటే వారి నివాసానికి వెళ్లి హరికృష్ణను పరామర్శించారు. కొరిశపాడు మండలం ,కొరిశపాడు గ్రామంలో గోలి శ్రీనివాసులు గారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొరిశపాడు లోనే దుడ్డు ఎసెయ్య గారి చిన్న కొడుకు దుడ్డు గౌతమ్ రోడ్డుప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గౌతమ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. కొరిశపాడు మండలం, పమిడిపాడు గ్రామంలో ఏరజాని పరిశుద్ధరావు కుమారుడు ఏరజాని వంశీ మరణించగా వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జె.పంగులూరు మండలం, తూర్పు కొప్పెరపాడు గ్రామంలో నాదెండ్ల శ్రీమన్నారాయణ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. జె.పంగులూరు మండలం, అలవలపాడు గ్రామంలో గొట్టిపాటి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలవలపాడు గ్రామంలోనే వజ్జా సుబ్బయ్య రోడ్డుప్రమాదం లో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.








